కొడవంటి కాశీపతిరావు



# మధ్యలోకం మనిషి

కన్నెపిల్ల హుషారులా, కింది వర్గం వాళ్ల గంజినీళ్ల సంతృప్తిలా రోడ్డుపక్క కాలవలోని నీళ్లు కలకల నవ్వుతూ పరుగులెడుతున్నాయి. ఆ ప్రక్క నేలబారుగా వంగున్న గుడిసె వేయి ఉద్ధరిణులతో దేవుని తీర్థం ప్రజలకు పంచిపెడుతున్న పూజారిలా నిర్మలంగా తళతళలాడుతున్నాది.

రోడ్డుకి రెండోవైపు నున్న షెడ్డు రేకులవిూంచి కారుతున్న ధారలు లెక్కల మేష్టారు గీసిన లంబరేఖల్లా వున్నాయి. షెడ్డు సమాజంలోని విూది వర్గానికి ప్రతినిధి అయితే అందులోని కుళ్లులా ధార లెంత కారుతున్నా దాని ముందున్న కాలవలోనే మురుగుతోంది. ఇటు చేరదామా అటు పోదామా అని ఊగిసలాడుతున్న మట్టిగోడల పెంకుటిల్లు ఏపాటి చిన్న చినుకులు పడినా పడిపోయేలా వుంది. చూస్తూంటే సమాజంలో ఏలాంటి చిన్న మార్పు వచ్చినా బ్రతుకులు కూలిపోయే మధ్యతరగతి ప్రజలా వుందది.

దారంట పోతూ వర్షానికి దొరికిపోయి, స్కూటరుతోపాటు ఆ షెడ్డులో, చేరేడు ఆనంగబాబు. నా బతుకు తెల్లారినా ఫర్వా లేదుగాని నా సైకిలు కేరేజికున్న ఫైళ్లు తడిస్తే మాత్రం ఇంతింతల వడగళ్ల వాన నా నెత్తిన పడుతుందేమో నన్న భయంతో ఆదరాబాదరా మరో గుర్నాధంకూడా అందులో చేరేడు.

ప్రారంభం తక్కువ శ్రుతిలో వుండి పోను పోను ఉచ్ఛస్థాయి నందుకునే సైరన్ కూతలా వాన జోరు హెచ్చయినట్టుంది. దాంతో గుడిసె ముందరి కాలవ ప్రవాహం ఎక్కువై ఆ వూరి చివరి ఫేక్టరీలో పనిచేసే కార్మికులు తాగే పదిపైసల టీ నీళ్ల రంగు తేలింది! షెడ్డు ముందరి కాలవలో మురుగు నీళ్లా ఫ్యాక్టరీకి తెచ్చే క్రూడాయిల్లా వుంది.

"వర్షం ఎక్కువైనట్టుంది" అన్నాడు వర్షంలోకి చూస్తూ ఆనందబాబు ... ఎదురుగా గోడ లేదు కాబట్టి షెడ్డుతోనో, మట్టిగోడల పెంకుటిల్లుతోనో. మిన్నూ మన్నూ ఏకంచేసే శ్రామిక వర్గంలోని విప్లవాన్ని చూసి ఝడుసుకుని ప్రాణా లరిచేతిలో

పెట్టుకునే కేపిటలిస్టుల భయం అతని గొంతులో తొణికిసలాడింది.

వర్షాన్ని చూసి అప్పటికే గజగజలాడి పోతున్నాడు గుమస్తా గుర్నాథం. 'దీనికిదేం పోయేకాలం పట్టుగుంది. ఆఫీసు చేరేవర కైనా ఆగిందికాదు దొంగముండా వర్షం.' అనుకుంటూ వర్కర్సంతా సమ్మెలో దిగితే అటు వాళ్ళతో కలవనూ లేక సమాధానపరచనూ లేక మధ్య నలిగి పోయే ఆ వూరి చివరి ఫేక్టరీ మేనేజర్లా ఇబ్బంది పడిపోతున్నాడు. స్కూటరుబాబు ఎవరితో మాటాడేడా అని చుట్టూరా చూసి తనతోనే అని నిశ్చయించుకుని సంకట పరిస్థితిలో ఫేక్టరీ యాజమాన్యం దయతో మాటాడితే పొంగిపోయే మేనేజర్లా, రక్తంలేని నవ్వొహటి నవ్వేడు.

"ఎక్కడా తెరిపిచ్చేట్టు లేదు బాబూ." అన్నాడు చివరికి. వర్షం తగ్గితే బాగుండు నన్న ఆశ, తగ్గదేమో నన్న భయం ఉందా గొంతులో. వర్షం పడకపోతే పంటలు పండవూ, పండకపోతే ధర లెక్కువైపోతా యేమో నన్న ఆలోచనా లేదు, అప్పటికా అవసరమూ లేదతనిలో. ఉద్యోగులు సమ్మె విరమిస్తే బాగుండుననే కాని, ఎందుకు చేస్తున్నా రెవరికోసం చేస్తున్నారని ఆలోచన లేని సమ్మె చేయని ఎన్జీవో మనస్తత్వం ఉందతనిలో.

నిశ్శబ్దంలో గడియారపు శబ్దంలా, పగ లంతా శబ్దం చేసిన ఫేక్టరీలో రాత్రిపూట నిశ్శబ్దంలా నిశ్చలంగా ఒకే మోస్తరుగా పడుతోంది వర్షం.

నున్నని తార్రోడ్డుమీద పేలాపు గింజల్లా తుళ్ళుతున్న ఇంతింతలేసి చినుకులు చూస్తూండగానే ఆకాశమ్మీది దేవుళ్ళందరూ షాట్‌పుట్ ఆడుతూంటే దొర్లి కింద పడుతున్నాయా అన్నట్టు అంతంతలేసి చిన్నసైజు ఇనపగుళ్ళ వర్షంగా మారి బాదుతోంది.

ఆ చుట్టుపక్క లెక్కడో బేరం దింపే సేడు కాబోలు రంగన్న రిక్షను షెడ్డులో దూర్చేసి తానుకూడా దూరేడు వర్షం ఎక్కువవ్వడంతో. దేవుడి విగ్రహంలా నల్లగా నిగనిగ లాడుతున్నాడు. అప్పటి కెంతసేపటి నుండి వర్షంలో నానుతున్నాడో నెత్తిమీది నుండీ, కట్టుకున్న బట్టల నుండీ నీళ్లు కారుతున్నాయ్. బట్టలు పిండుకుని, చేత్తోనే మొహంమీదా, చేతులమీదా వున్న తడిని ఊడ్చుకుని దులుపుకొంటున్నాడు.

"ఒరేయ్ కళ్లు కనపట్టం లేదేంట్రా?" అంటూ గర్జించేడు ఆనందబాబు. ఏవో రెండు దేశాల మధ్య యుద్ధం ఆపడానికి సమావేశమైన ఐక్యరాజ్య సమితి కార్యాలయం పక్కనే ఆ రెండు దేశాలూ కూడబలుక్కుని బాంబులు వేస్తే అదిరిపోయే సమితి కార్యదర్శిలా తుళ్ళిపడ్డాడు గుర్నాథం. మెల్లిగా తలకాయ తిప్పి "మాణ్ణేదు బాబూ... అనేసి మళ్లా తన పనిలో మునిగిపోయేడు రంగన్న.

"దొంగ రాస్కెల్... మళ్లా అదే పన్జేస్తున్నావ్... కళ్లు నెత్తిమీది కొచ్చేయా?" అంటూ మరింత రోషంతో మెరుపులా వెళ్లి పిడుగుల్లా పడపడ లాడించేసేడు ఆనంద బాబు. సంగతేవిటో తెలీకపోయినా మూడో వాడు కాబట్టి ఆనందబాబు చేతులు పట్టుకుని వెనక్కి లాగేసేడు గుర్నాథం.

"మాణ్ణేదు బాబూ అన్నా ఇదేవన్నేయంరా దేవుడా...!" అంటూ గొణుగుతున్నాడు రిక్షా రంగన్న.

"రిక్షా తోలుకునే వెధవలకి ఎంత పొగరో చూడండి. చూడలేదంటూ మళ్ళా ఆ పనే చేస్తున్నాడు. ఒంటిమీది నీళ్లూడ్చి నామీదే దులిపేస్తున్నాడు..." అంటూ

## రక్తదానం !

ఆస్పత్రులలో కలుషిత రక్తం రోగుల శరీరాలలోకి ఎక్కించబడే ప్రమాదం ఉన్నదని, రక్తదానానికి డబ్బులు ఇస్తున్నందువల్ల కొందరికది 'వృత్తి' అయిందనీ, రోగాలున్నా చెప్పరనీ, కలుషితరక్తం ఎక్కించడం వల్లే పచ్చకామెర్ల వ్యాధి పెరుగుతోందనీ, భారత్ రెడ్‌క్రాస్ సంస్థ హెచ్చరించింది. ఈ ప్రమాద నివారణకు ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నీ క్షుణ్ణంగా తెల్సుకున్న తరువాతనే రెడ్ క్రాస్ సంస్థ రక్తం తీసుకుంటోంది. రక్తదానానికి 18 - 25 వయస్సుగల యూనివర్శిటీ విద్యార్థులు మాత్రమే ముందుకొస్తున్నారట. ప్రభుత్వాధికారులు, పారిశ్రామిక కార్మికులు చాలా తక్కువగా ముందుకొస్తున్నారు అని కూడా సీరి పరిశోధనలో వెల్లడైంది.

ఆవేశంతో వగరుస్తున్నాడు ఆనందబాబు.

"ఈసారికి వాణ్ణి క్షమించెయ్యండి..." అంటూ ఆయనకీ, "ఏవిరా పక్కన ఎలాంటి మనుషు లున్నారో చూసుకుని దులపవూ — పైగా పెద్దాళ్లతో తగువులు తెచ్చుకుంటా రేంరా..." అంటూ రిక్షావాడికీ సర్ది చెప్పేడు గుర్నాథం.

"ఇలాంటి వాళ్ళని క్షమించాలా...? చీరెయ్యాలా...!" అంటూ ఇంకా పొడిగిస్తూ ఆనందబాబూ... "ఆ సీరేత్తావు!? ఏటి, నీకేనేటి బలవుంది...! రిక్షావోళ్లంతా ఏకవయితే మీ పొప్పరేటర్లందర్నీ ఉప్పెన్నాగా తుడిసేత్తాం..." అంటూ మీది మీదికి వస్తూ రిక్షావాడు దెబ్బలాడుకుంటున్నారు.

గుర్నాథం "ఏదో చిరాకులో ఉన్నారు కావా లాయన... దానిమీద నువ్వు నీళ్లు దులపరించేసరి క్కోపవొచ్చింది. ఊరుకోరా నాయనా" అంటూ రిక్షావాణ్ణి సముదాయించేడు. తర్వాత తగ్గు గొంతులో... "తక్కువ్వాళ్ల నోళ్ళలో నోళ్ళు పెట్టకూడదు బాబూ... మనకే పరువు తక్కువ..." తగువు లెప్పుడూ ఉన్నవాడికీ లేనివాడికీ వస్తాయి, తగ్గించినా పెంచినా వాటి బాధ్యత మాత్రం మధ్యవాడిదే నన్నంత సహజంగా ఆనందబాబుకి కూడా బోధపర్చేడు గుర్నాథం.

దాంతో ఇద్దరూ శాంతించేరు. కాని సంస్కారం తగ్గిపోయి ప్రతి చిన్న విషయానికీ తగువులు తెచ్చుకుని అవి యుద్ధాలుగా మార్చేసుకునే మానవజాతి మీద అసహ్యాన్నంతా భళ్ళున కక్కేస్తోంది ప్రకృతి. యుద్ధ సమయాల్లో దాని తీవ్రతని ఎక్కువ చేసి తద్వారా డబ్బు చేసుకునే కేపిటలిస్టుల్లా వర్షం చేస్తున్న ఆర్భాటాన్ని రెండింతలు చేసి చూపుతోంది రేకుల షెడ్డు. ప్రపంచం అల్లకల్లోల మైపోతున్నా చెక్కుచెదరని గడ్డిపరకలా చీకటిని పొట్టలో దాచుకుని అలానే వుంది గుడిసె. మట్టి గోడల పెంకుటిల్లు మాత్రం ఏమైపోతానో అన్న భయంతో ప్రకృతికి ఉడతాభక్తిగా ఒక్కో పెంకూ, ఒక్కో మట్టి పెళ్లా సమర్పించుకుంటోంది.

వాళ్ల మెదళ్లలో ఐక్యరాజ్య సమితి కెన్ని సమస్యలున్నాయో అన్ని ఆలోచనలూ ముళ్ళు వేసుకుంటున్నాయి. ప్రపంచంలో అల్లర్లూ, యుద్ధాలూ ఎక్కువైపోతూంటే ఆ సమస్యలు మరింత జటిలమైపోతున్నట్టుగా, వర్షం ఎక్కువౌతున్నకొద్దీ ముగ్గురికీ వాళ్ల

వాళ్ల ఆలోచనలు మరింత పిచ్చెక్కిస్తున్నాయ్.

ఇవాళ్ల ఫేక్టరీ ఇన్‌స్పెక్టరు పదోగంట వల్లా వస్తానన్నాడు. తొమ్మిదిగంటలకే తను చేరుకుని రిసెప్షనూ గిసెప్షనూ ఇచ్చేసి ఒద్దరగొట్టేస్తే తనకు మేకు దిగ్గొట్టించకుండా వుంటాడు. అసలే వాడు చండశాసనుడు. స్టాఫ్‌తో చెప్పేడు తను. కాని వాళ్లకేం పోయింది. బాధ్యతగా ఆయనకి సదుపాయాలు చూస్తారన్న నమ్మకమేముంది. పైగా ప్రొప్రయిటరు లేడుకదా అని ఈ యూనియన్‌వాళ్లు లేనిపీ పోనిపీ చెప్పెయ్యొచ్చు. పోనీ స్కూటరక్కడే లాక్ చేసేసి రిక్షాలో వెళ్లిపోదామా అంటే వెధవ వీడొక్కడే వున్నాడు. పైగా ఇప్పుడే దెబ్బలాట జరిగింది. తను పిలుస్తాడా... ఛఛ ప్రిస్టేజి పోతుంది. ఊరుకుంటాంటే అప్పుడే పదిన్నర అయిపోయింది. కిందా మీదా పడుతున్నాడు ఆనందబాబు.

రెండు రోజులుగా జమాబందీ జరుగుతోంది. ఇవాళ్టి ఫైల్సు రాత్రంతా యింటి దగ్గర కూర్చుని అప్ టు డేట్ చేసేడు. ఎంత తొందరగా వెళ్దామన్నా పాడుముండా వర్షం పట్టుకుంది. ఏవిటి చెయ్యడం. తెగించి వెళ్లిపోదామంటే ఫైల్సుకి రక్షణే లేదు. సైకిలు షెడ్డులోనే వదిలేసి రిక్షాలో పోదామంటే, సైకిలుకి లాకూ లేదు జేబులో డబ్బులూ లేవు. దేవుడా ... వర్షం తగ్గించు అని ప్రార్థించడం తప్ప యింకేం చెయ్యగలను ... అంటూ నిస్పృహయంగా వాపోతున్నాడు గుమస్తా గుర్నాథం.

వారసంలో చేరంగనిలే బాగ్గిట్టుబాటవుద్ది. ఇందాకటి బేరం రెండ్రూపాలు కిట్టింది. ఇంత పెద్ద వానయితే ఎవలూ రిక్షా ఎక్కరు. తడిసిపోతారు. కసింత తెరిపిచ్చినాదంటే బేరం తగులుద్ది. ఇయ్యాల ఎందుసేపలు కొనాల. మాపటికి ఓ గళాసు ఎక్కువేసుకోవాల. మరింకేటి తడితేమాత్రం జొరంగిరం మందాపల కొల్తాదేటి అనుకుంటూ బేరం కోసం ఎదురు చూస్తున్నాడు రిక్షా రంగన్న.

బుద్ధిగా పన్జేసే వాడెవ్వడూ బాగుపడ్డన్న సంగతి తెలీదుకామోసు. గడియారం ముళ్ళు ఎండా వానా చూడకుండా తెగ పరిగెడుతున్నాయ్. పదిన్నరల్లా పదకొండయింది. ఇక ఆనందబాబు ఆగలేకపోయేడు.

"మేస్టారూ... మీ రెక్కడి కెళ్ళాలి ?" అంటూ గుర్నాధాన్నడిగేడు. ఉన్నవాడు ఆరుస్తాడా తీరుస్తాడా అనుకున్నా ఎప్పటికప్పుడు వాడు మాటాడ్తే భుజాలు పొంగిపోతాయి మధ్యవాడికి.

"తాలూకాఫీసుకు బాబూ..." అన్నాడు వినయంగా.

ఒక గడియ చెప్పడమా మానడమా అంటూ ఆలోచించి నీళ్లు నమిలి కాస్త హోదాలో... "చిన్న హెల్ప్ చేస్తారేవిటి... మరేంలేదు ఆ రిక్షా కాస్త కుదురుస్తారూ... మీకూ అర్జెంటైతే ఈ రిక్షాలోనే వద్దురు గాని" అన్నాడు.

మీదివాడికి తెలుసు ఎవర్నెక్కడ గురి చూసి కొడితే ఎలా పన్జేస్తాడో. "అబ్బెబ్బే... నే నెందుకండీ... పైగా నా సైకిలూ... రిక్షా మాటాడులానుండండి... ఇంతకీ మీ రెక్కడి కెళ్ళాలి బాబూ..."

"మా ఫేక్టరీకి..." అంటూ ఇంకేదో చెప్పబోయేడు ఆనందబాబు.

"ఓహో..." అనుకుని "ఒరేయ్ బాబూ వూరి చివర ఫేక్టరీక్కడతావురా" అంటూ "ఎంత ?" అనడిగేడు గుర్నాథం.

'ఏటి నువ్వు రిక్షా ఎక్కుతావేటి. మొహం సూడ్రా' అన్నట్టుగా చూసి, "మూడ్రూపాలు" అన్నాడు కేర్‌లెస్‌గా రిక్షా రంగన్న.

"ఎంత వర్షమైతే మాత్రం అంతెక్కువేమిట్రా... ఆ బాబూ రోజూ వెళ్తున్నదే గదా రూపాయిన్నరకి..." అన్నాడు గుమస్తా.

"అలాగవుతే మూడ్రూపాలే... ఇష్టవయితే ఎక్కమను. కష్టవయితే మాని." అంటూ కుండ పగలేసేడు 'నీకని వుంటే లద్దురూపాయైనా తగ్గిద్దునేమో' అన్నట్టుగా.

ఆనందబాబు స్కూటర్ లాక్‌చేసి మాటాడకుండా దర్జాగా రిక్షా ఎక్కిపోయేడు. "మీరూ రండి ... డ్రాప్ చేస్తాను." అన్నాడు తొంగిచూస్తూ ఫార్మాలిటీకి ... మనసులో మాత్రం 'వీడు రాకపోతే బాగుణ్ను' అనుకుంటూ.

"అబ్బే లేదు బాబూ. మీరు వెళ్లిరండి ... ఒరేయ్ లాగించరా రిక్షా..." అంటూ సగం ఏడుపు ముఖంతో రిక్షావాణ్ణి కేకేసాడు.

## బంగాళా దుంపలతో ఊరగాయ

కావలసిన వస్తువులు :

బంగాళాదుంపలు 1 కె.జి., మెత్తని ఉప్పు 1/8 కె.జి., ఆవనూనె 1/2 కె.జి., నిమ్మకాయలు 1/2 కె.జి.. శనగ పప్పు 2 టేబిల్ స్పూనులు, మినపప్పు 2 టేబిల్ స్పూన్లు, తెల్ల ఉల్లి (వెల్లుల్లి) నాలుగు పాయలు, ఎండు మిర్చి 6, ఆవాలు 2 స్పూన్లు, మిరపపొడి (కారం) 1/8 కె.జి., పసుపు ఒక చెంచా, కరివేపాకు కొంచెం.

చేసే విధానం:—

దుంపల్ని శుభ్రంగా కడిగి ఒక్కొక్క దాన్ని నాలుగు లేక ఆరు ముక్కలుగా తరిగి కొద్ది సేపు ఎండబెట్టి ఉప్పు, కారం, ఆవపిండి, పసుపు, 300 గ్రాముల నూనె, ఒక వెడల్పాటి బేసిన్‌లో వేసి బాగా కలిపి జాడీలోకెత్తి బాగా మూతి బిగించాలి. 2 రోజులు అట్నే పెట్టాలి.

మూడవ రోజు నిమ్మరసం తీసి పోసి, మిగిలిన 200 గ్రాములనూనెలో పోపు గింజలు పై చెప్పినవి (కరివేపాకుకూడా) వేసి చల్లారిన తరువాత వాటితో చేర్చి బాగుగా కలిపి 10 రోజుల తరువాత వాడుకోవచ్చు. చేయడం సులువు. సంవత్సరం పాడువునా నిల్వ ఉంటుంది, ఖర్చు తక్కువే. ముక్కలు బాగా వూరి కొత్త ఆవకాయ ముక్కలా ఉంటాయి.

—శ్రీమతి లక్ష్మీ సురేష్

గుమస్తా గుర్నాధం ఒక్కడూ మిగిలేడు. జమాబందీకి ఆలస్యం అయినందుకు పడే తిట్లూ, వచ్చే శ్రీముఖాలూ ఊహించుకుంటే పడుతున్న వర్షానికి నాలుగింతలుగా కనిపించని వర్షాన్ని కురిపిస్తున్నాయి అతని కళ్ళు.

వర్షం ఇంకా బాదుతూనే వుంది. రేకుల షెడ్డు ఉన్నవాడిలా యింకా డబ్బాకొడుతూ డబడబ లాడుతూనే వుంది. దాని ఎదురుగా గుడిసె కూడా అలానే వుంది.

కాని ... కాని ... కరువొచ్చినా, ఖరీదు లెక్కువైనా, యుద్ధాలొచ్చినా, ఉత్పాతాలు ముంచినా, విప్లవాలొచ్చినా, వింతలు జరిగినా, సమ్మెలు చేసినా, షోకులు మారినా, నలిగిపోయేదీ... చితికిపోయేదీ ... చివరికి ఆహుతయేదీ ... మధ్యతరగతివాడే నన్నంత సహజంగా ఆ పక్కనున్న మట్టిగోడల పెంకుటిల్లు మాత్రం కూలిపోయింది.